నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం 27 ఆగస్టు 2023

పీహెచ్‌సీలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను, ఆస్పత్రిని తనిఖీ చేశారు. ప్రసూతి అయిన తల్లికి కెసిఆర్ కిట్టు ను అందజేశారు. మదర్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం లో వచ్చే ప్రతి బెన్ఫిట్ ను లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పిహెచ్‌ఎస్సి వైద్యులు సురేష్, ఆయుష్ వైద్యులు రమ్యశ్రీ, సిబ్బంది భీం, శ్రీహరి, దోమల శ్రీధర్, స్వాతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ కిట్ అందజేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

నో బ్యాగ్ డే

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో శనివారం నోబ్యాగ్ డేను నిర్వహించినట్టు ప్రధానో పాధ్యాయులు బస్వంత్ పటేల్ తెలిపారు. విద్యార్థుల కు చంద్రయాన్-3 విశేషాలు వివరించి నమూనా చిత్రాలను ముగ్గుల రూపంలో వేయించినట్టు తెలిపారు. అనంతరం విద్యార్థులతో ఆటలాడిం చారు. డిజిటల్ స్క్రీన్ పైన స్పేస్ చిత్రాలను చూపించి సైన్స్ ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పండరి, మనోహర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


చంద్రయాన్-3పై విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

సీపీఎస్ రద్దు చేయాలి

- పీఆర్‌సీ కమిటీ నియమించి ఐఆర్ ఇవ్వాలి
- యూఎస్‌పీసీ రాష్ట్ర ప్రతినిధుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ అనేక సమస్యలను పెండింగ్ లో ఉంచడం సరి కాదని, ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని యూఎస్‌పీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్ర మాలకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో జులై నెలలో మండల స్థాయిలో ఆగస్ట్ 12న జిల్లా స్థాయి నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో సెప్టెంబర్ 1 న తలపెట్టిన రాష్ట్ర స్థాయి మహాధర్నా ను విజయవంతం చేయాలని ప్రచారంలో భాగంగా యుఎస్ పి సి రాష్ట్ర నాయకులు చావ రవి, శాంతన్, యానం విజయ్ కుమార్, కొమ్ము రమేష్, జాదవ్ వెంకట్ రావు లు జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశానికి హాజరై ప్రసంగించారు.

మొదటి పిఆర్ లో దాదాపు మూడు సంవత్సరాల కాలాన్ని వధా చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను దారుణంగా మోసం చేశారని, జులై నెలలో కొత్త పిఆర్సి కమిటీ వేయాల్సి ఉండగా ఇదిగో అదిగో అంటూ వాయిదా వేయడం సరికాదని వెంటనే పి ఆర్ సి కమిషన్ ను నియమించి ఐ ఆర్ (ఇంటరిం రిలీఫ్) ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిటీ వేయాలని, జులై 1 నుండి మధ్యంతర భతి మంజూరు చేయాలి నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. '2004కు ముందు నోటిఫి కేషన్ల ద్వారా నియమకమైన ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయాలి నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని 8 లక్షలకు, పొదుపు ముత్తాల పై రాయితీని 3 లక్షలకు పెంచాలి. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి. పండితులు పీఈటి పోస్టులు అప్గ్రేడేషన్ పై ఉన్న న్యాయవివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు తదితర డిమాండ్లు ఎకరవు పెట్టారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నిజామాబాద్ జిల్లా నాయకులు సత్యానంద్, రమేష్, సురేష్, సత్యనారాయణ, బాలయ్య, రాజన్న, సుధామ్, బోజన్న, అరవింద్, గంగాధర్, చందర్, సిరాజ్, ఆనందం, నాగేష్, మల్లేష్, ఓమాజి, బాలరాజ్, పెంటన్న, గంగాధర్, ప్రకాష్, రమణ, రాజారామ్, లింగన్న, రమణ కామారెడ్డి జిల్లా నాయకులు సాయిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ డిమాండ్
- పలు మండలాల్లో నిరసన.. తహసీల్దార్లకు వినతి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం బాన్సువాడ పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా సీఐటీయూ నాయకులు రవీందర్, ఖలీల్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ కార్యకర్తల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయన్నారు. ఆశలకు కనీస వేతనం ఇవ్వాలని, పనికి తగిన పారితోషికం అంటూ ఇతర పనులు చేయించడం వంటి పనులు చేయించడం సిగ్గుచేటు అన్నారు. 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసు మేరకు ఆశాలను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత, 18 వేల కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల యూనియన్ రాష్ట్ర నాయకులు లావణ్య, సుమలత, పల్లవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు.. జుక్కల్‌లో వినతిపత్రం అందజేత

ఆశాల డిమాండ్‌లు నెరవేర్చాలి

జుక్కల్ : ఆశా వర్కర్ల న్యాయమైన పదకొండు డిమాండ్లు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని కోరుతు శనివారం సిఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు బైటాయించారు. ఈ సంధర్భంగా సిఐటీయూ నాయకుడు సురేష్ గొండ మాట్లాడుతు ఆశా వర్కర్లకు నెలకు సమాన పనికి సమాన వేతనం పద్దేనిమిది వేల రూపాయలు ఇవ్వాలని, పీఎఫ్ ఇఎస్ఐ సౌకర్యంతో పాటు తమ పదకొండు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ గంగాప్రసాద్ కు అందించారు.

సదాశివనగర్ : సదాశివనగర్ మండలంలోని ఆశవర్కర్లు శనివారం సదాశివనగర్ తహసీల్దార్ హిమబిందు కు వినతి పత్రం అందించారు. ఆశవర్కర్లకు 18000/- పిక్స్ డ్ వేతనం ఇవ్వాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కలు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు గ్రూప్-2 ఉచిత శిక్షణ : కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణా రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బుద్దిస్ట్ లు, పారశీ కులకు కామారెడ్డి పట్టణంలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నామని తెలిపారు. ఆసక్తి గల జిల్లాకు చెందిన అభ్యర్థులు ఈ నెల 30 లోగా తమ విద్యార్హతలతో పాటు కుల ధ్రువీకరణ పత్రాన్ని జతపరచి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని 2వ అంతస్తులో గల జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ 222, నందు ధరఖాస్తు సమర్పించాలని, వివరాలకు 7306242629 ఫోన్ నెంబర్ కు సంప్రదించవలసినదిగా కలెక్టర్ సూచించారు.

గురుకులంలో ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్‌లు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బీపీసీ లో మిగిలి ఉన్న ఎస్సీ రెండు సీట్లకు 28న స్పాట్ అడ్మిషన్లు ఉన్నట్లు కళాశాల ప్రధాన ఆచార్యులు ఎం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2022బీ- 23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణతై, గ్రామీణ ప్రాంత తల్లిదండ్రుల ఆదాయం రూ, 1,50,000, పట్టణ ప్రాంత తల్లిదండ్రుల ఆదాయం రూ రెండు లక్షలు ఉన్న ఎస్సీ విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతోపాటు జిరాక్సు తీసుకొని ఈనెల 28 సోమవారం ఉదయం 10 గంటలకు ఉప్పల్వాయి లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్లలో పాల్గొని, అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

విదేశీ విద్యకు నిరుపేద మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-తాడ్వాయి

విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించాలనుకునే పేద మైనారిటీ విద్యార్థులకు సి.ఎం. ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం కింద ఆర్థిక సాయం అందజేయను న్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైను, పార్శీ, బౌద్ధ మతానికి చెందిన పేద మైనారిటీలకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ స్కాలర్షిప్ అందజేయనున్నదని ఆయన తెలిపారు. 2023 సంవత్సరం స్ప్రింగ్ సీజన్‌లో విదేశీ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా డాక్టరేట్ కోర్సులు చదివేందుకు స్కాలర్షిప్ లేదా ఆర్థిక సహాయం అందించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నదని ఆయన తెలిపారు. వార్షికాదాయం 5 లక్షల లోపు ఉండి, విదేశీ విశ్వ విద్యాల యాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా డాక్టరేట్ కోర్సులలోప్రవేశం తీసుకున్న అభ్యర్థులు మాత్రమే అర్హులని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 21 సాయంత్రం 5 గంటల లోగా కలెక్టరేట్ సముదాయం, 2వ అంతస్తులో గల మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకో వాలని, వివరాలకు 8096973346 నెంబరును సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

డీజే సెట్ చోరీ

నవతెలంగాణ-తాడ్వాయి

కాళోజివాడి గ్రామంలో డీజే చోరీకి గురైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. గ్రామానికి చెందిన ముస్కు రవికుమార్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఫంక్షన్ ఉండగా డీజే పెట్టి రాత్రి ఇంటికి వెళ్లిపోయారు. అనంతరం 25న ఫంక్షన్ హాల్‌కి వెళ్లి చూడగా డీజే కనపడలేదు. దీని విలువ రూ.1.90 లక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఈ విషయమై బాధితుడు ముసుగు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-రాజంపేట్

అనారోగ్య సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై.. జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సత్తయ్య (75) గత కొద్దిరోజులుగా ఆరోగ్యం బాగాలేక చాలా ఇబ్బంది పడుతున్నాడు. 22వ తేదీ నాడు కామారెడ్డి లోని హాస్పిటల్ లో చూపించుకోవడానికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం మధ్యాహ్నా చెరువులో వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

మధర్‌థెరిస్సా జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇంద్రానగర్ 6వ వార్డులో బహుజన సమాజ్ పార్టీ ఎల్లారెడ్డి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మధర్ థెరిస్సా జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు మర్లు సాయిబాబు మాట్లాడుతూ కుష్టు రోగులకు బీద ప్రజలపై ఆప్యాయతతో సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు ఎర్రోళ్ల మెదక్ ప్రభాకర్, సంఘని రమేష్, బక్కుల సాయిలు తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న నాయకులు

మహిళా సమైక్య అధ్యక్షులుగా సులోచన

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలుగా మోతే గ్రామానికి చెందిన గడ్డం సులోచనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. శనివారం లింగంపేట్ మండల సమైక్య నూతన కార్యవర్గం డిపిఎం రవీందర్ రావు సుధాకర్. రమేష్ బాబు. సురేష్. వకుల గారి ఆధ్వర్యంలో నూతనంగా మండల సమైక్య కార్యవర్గాన్ని గ్రామ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా మంద నందిని, కార్యదర్శిగా బండ ఎల్లవ్వ సహాయ కార్యదర్శి నాని, గీతాంజలి తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ సీసీలు మెహర్, మన్సూర్, రాజిరెడ్డి, శ్రావణ్, స్వప్న, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ

ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం

- అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి
- మార్పులు, చేర్పులకు పోలింగ్ బూత్‌ల వారీగా స్పెషల్ డ్రైవ్‌ను వినియోగించుకోవాలి
- పలు సెంటర్‌లను తనిఖీ చేసిన కలెక్టర్


గాంధారిలో బూత్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్


మద్నూర్ మండల కేంద్రంలో..

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)/గాంధారి

ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కామారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీ, గంజి లోని జిల్లా పరిషత్ పాఠశాలలోని వివిధ పోలింగు బూతులను సందర్శించారు. 203 నుంచి 208 వరకు, 220,221 పోలింగ్ బూతులతో ఉన్న బి.ఎల్.ఓ. లతో ఉన్న ఓటరు ముసాయిదా ప్రతులను, ఓటరు నమోదు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ఓటరు నమోదుతో పాటు మార్పులు,చేర్పులు, ఆక్షేపణలు, అభ్యంతరాలు స్వీకరించుటకు నేడు, రేపు తిరిగి సెప్టెంబర్ 2,3 తేదీలలో చేపడుతున్న ప్రత్యేక డ్రైవ్ కు అవసరమైన ఫారం-6,7,8 అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలోని 791 పోలింగ్ బూతులతో బ్లాక్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బి.ఎల్.ఓ. ల వద్ద ఉన్న ఓటరు ముసాయిదా జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకొవాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండే ప్రతి యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొవాలన్నారు. బి.ఎల్.ఓ. ల వద్ద ఓటరు నమోదుకు ఫారం-6, ఫారం 8 ద్వారా పేరు, చిరునామాలో సవరణ, ఫోటో, పోలింగ్ కేంద్రాల మార్పు కు ఫారాలు అందుబాటులో ఉంచామన్నారు. సెప్టెంబర్ 21 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు. అక్టోబర్ 4 న ఓటర్ల జాబితా వెలువడుతుందని, ఆ జాబితా ప్రకారమే రాబోయే సాధారణ ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత, ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం ఈ నెల 27 న, తిరిగి సెప్టెంబర్ 2,3 తేదీలలో నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొని పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడంలో సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట కామారెడ్డి తహశీల్దార్ లతా, ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సాయిలు ఉన్నారు.

గాంధారి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు ఓటర్ నమోదు కోసం ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, పాల్గొన్నారు.

ఓటరునమోదుకు ప్రత్యేక శిబిరం

మద్నూర్ : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకునేందుకు బూత్ లెవల్ ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో గల 24, 26, 27, 28, 29 ఐదు బూత్‌లలో ఓటర్ నమోదు కోసం శుక్రవారం నాడు బిఎల్‌ఓ లు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని మార్పులు చేర్పులు చేసుకునే వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ అవకాశం ఈ రెండు రోజులతో పాటు సెప్టెంబర్ 2, 3 తేదీల్లో కూడా ఓటు నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో అర్హులైన వారు దరఖాస్తులు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కోరుతున్నారు.

ఓటర్ నమోదు పక్కాగా నిర్వహించాలి

పిట్లం : ఓటర్ నమోదు పక్కగా నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన బిఎల్‌ఓ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు గాను మండలంలోని ఆయా పంచాయతీల లో గల 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆయన సూచించారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం ను పరిశీలించి , హరితహారం లో భాగంగా గ్రామంలో పాలిమేరలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ బ్రహ్మం , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సందర్శన

రాజంపేట్ : రాజంపేట్ మండలంలోని కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలను శనివారం తహసిల్దార్ అనిల్ ,సూపర్ వైజర్లు సందర్శించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. బియల్ ఒ లు స్పెషల్ క్యాంపస్ డే సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రాలలో కొత్తగా ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పుల కోసం ఫామ్‌లు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రేఖ, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగపూర్ ఓటర్ నమోదు ప్రక్రియ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) చిత్ర మిశ్రా సందర్శించి పరిశీలించారు. ఓటర్ గా నమోదు లేనివాళ్ల ఓటు హక్కును వెంటనే నమోదు చేసుకోవాలన్నారు.



కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ పరిశీలన.. పిట్లంలో ఓటరు దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో

ఎట్టకేలకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని లాడేగామ్ గ్రామ బీటీ రోడ్డు పనులను ఎట్టకేలకు శుక్రవారం సర్పంచ్ అశ్విని రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు నీలుపటేల్ తెలిపారు. మహమ్మదాబాద్ రోడు నుండి లాడేగామ్ మీదుగా చిన్న ఎడ్గి జీపీ రోడ్డు వరకు 8 కిలోమీటర్లుకు గాను, వ్యయం 3కోట్ల 23 లక్షలు రూపాయలు మంజూరైనాయని, పనులను స్థానిక మండల, గ్రామస్థాయి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించినట్టు తెలిపారు. చాల ఎండ్లుగా బీటీ రోడ్డు కోసం గ్రామస్తులు ఎదురు చూస్తున్న క్రమంలో పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని గ్రామ బీఆర్ఎస్ యువ నాయకుడు రాజశేఖర్ పటేల్ తెలిపారు. ఎమ్మెలే హన్మంత్ షిండే చేసిన కృషి, సహకారం మరువ లేమని గ్రామస్తులంతా పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్విని పటేల్, నాయకులు నీలుపటేల్, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు మాదారావ్ దేశాయి, జుక్కల్ మాజీ సర్పంచ్ బొల్లి గంగాధర్, యువ నాయకుడు రాజశేఖర్ పటేల్, రామ్ రావ్ నాయిక్, విఠల్ గౌడ్, యూత్ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.


బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలన

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్‌వాడీ జీపీలో ఐదు లక్షల వ్యయం తో స్థానిక ఎమ్మెల్యే హన్మంత్ షిండే సహకారంతో చేపట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ గౌళే యాదవ్, జేపిఎస్ దివ్య పరిశీలించారు. సర్పంచ్ జీ.యాదవ్ మాట్లాడుంజూ నిర్మాణ పనులను పటిష్టంగా నాణ్యతగా చేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. పనులు త్వరలో పూర్తీ అవుతాయని, వచ్చే నెలాఖరు వరకు ప్రారంబించుకుంటామని చెప్పారు. వీరి వెంట జీపీ పాలకవర్గం, గ్రామస్తులు హన్మంత్ పటేల్, మాదారావ్ పటేల్, తదితరులున్నారు.

మొరం తవ్వకాలు నిలిపివేత

- నవతెలంగాణ కథనంతో స్పందించిన అధికారులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



మొరం అక్రమ తవ్వకాలు చేపట్టి గుట్టలు కొల్లగొడుతున్న వైనంపై నవతెలంగాణలో శనివారం ప్రచురితమైన కథనంతో అధికారులు స్పందించారు. తహసిల్దార్ దశరథ్, అటవీశాఖ అధికారి సంజయ్ గౌడ్ తవ్వకాలు చేపట్టిన ప్రదేశానికి వెళ్లి తవ్వకాలు నిలిపివేయించినట్టు తెలిపారు. వాహనాల వివరాలు నమోదు చేసుకున్నామని.. కేసు నమోదు చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా అటవీశాఖ అధికారి సంజయ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అటవీ శాఖ భూముల్లో 29534 ఎకరాల భూమి ఎఫ్ ఆర్ వో బట్టలు ఇచ్చినవి ఉండగా అంజనీ గ్రామంలో సర్వేనెంబర్ 126 సర్వే నంబర్ మాత్రమే 53 ఎకరాల అటవీ శాఖ భూమి ఉందని ఒకవేళ అటవీ భూమిలో గనక తవ్వకాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఆరోగ్యశ్రీతో 1600 పైగా రోగాలకు చికిత్స

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/లింగంపేట్

మండల కేంద్రంలోని బాలికల గురుకులంలో శనివారం రోజున ఆరోగ్యశ్రీ పథకం ఉపయోగాలపై విద్యార్థులకు ఆరోగ్యశ్రీ సిబ్బంది సంతోష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో 1600 రోగాలకు చికిత్స అందిస్తుందని ప్రభుత్వ దవాఖానాల్లో 640 వ్యాధులకు ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భారం కాకుండా ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం అందిస్తుందని కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఆరోగ్యశ్రీ పథకం అమల్లో ఉందని ఏదైనా సమస్య వస్తే ఆసుపత్రి వెళ్లిన తర్వాత ఆరోగ్యశ్రీ పథకం ఆసుపత్రిలో ఉందా అని ఆరా తీసి ఆ పథకం ద్వారా చికిత్స పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో శివాజీ, కనకమ్మ, సంతోష్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ సేవలపై అవగాహన

ఆయుష్మాన్ భారత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

లింగంపేట్ : విద్యార్థులు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య మిత్ర అనిల్ కుమార్ విద్యార్థులకు సూచించారు. శనివారం లింగంపేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలు, జూనియర్ కళాశాల నందు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో శ్రీమతి విశాలాక్షి మరియు జనరల్ మేనేజర్ సత్యనారాయణ ఆదేశానుసారం సాంఘిక సంక్షేమ పాఠశాలలందు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకంలో గురించి విద్యార్థులకు వివరించారు. మరిన్ని వివరాలకు 8555801415, 8333817038 మొబైల్ నెంబర్‌లకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పుష్పలత, ఆరోగ్య మిత్ర అనిల్ కుమార్, కృష్ణ వర్ధన్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ శిరీష, ఆంజనేయులు, శ్రావణి పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రాజంపేట్

మీసేవ నిర్వాహల సమస్యలను పరిష్కరించాలని నిర్వాహకులు తహసిల్దార్ అనిల్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర ఎంతో ఉందని, అయినా తమకు సరైన గుర్తింపు భద్రత లేదని అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 నుండి నాటికి ట్రాన్సాక్షన్ 10 కోట్లు దాటినా కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఒకప్పుడు మీసేవ నిర్వహణ కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని నేడు ఒకరు బతకడం కూడా కష్టంగా మారిందని అన్నారు. 2010లో ఉన్న సర్వీస్ లను పునరుద్ధరించాలని కమిషన్లను పెంచాలని ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు ప్రతి సంవత్సరం చెల్లించే ఎమ్మెస్సీ ఫీజులు రద్దు చేయాలని స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు మర్రి సునీల్ కుమార్,తిరుపతి,రాజు,ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.


తహసీల్దార్‌ను సన్మానించిన మీ సేవ నిర్వాహకులు

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రానికి చెందిన మాజీ నీటిపారుదల శాఖ చైర్మెన్ సున్నపు ఇస్తారు భార్య నర్సు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు మెరుగు గంగయ్య తండ్రి చిన్న భూమన్న కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడడంతో ఆయనని పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. బోడ రాజకుమార్‌కు కాలు విరిగి అనారోగ్యంతో ఇంటి వద్దే ఉండడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
ఆదివారం 27 ఆగస్టు 2023

అధికారుల అనుమతి లేనిదే బయటకు వెళ్లొద్దు

- స్త్రీ శిశుసంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రసూల్ బి

నవతెలంగాణ-ఎడపల్లి

అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులతో పాటు ఆయాలు సంబంధిత శాఖ ఉన్నతాధికారుల అనుమతులు లేనిదే విధులకు దుమ్మాలు కొట్టకూడదని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రసూల్ బి హెచ్చరించారు. మండలంలోని వడ్డెపల్లిలో అంగన్వాడీ కేంద్రం-1లో మైనావతి సంబంధిత ఐసీడీఎస్ అధికారులకు కనీస సమాచారం తెలపకుండా సెలవు పెట్టకుండా శుక్రవారం కేంద్రానికి గైర్హాజరు కావడం పట్ల జిల్లా పీడీ, ఐసీడీఎస్ జానకి అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం సందర్శించారు.

యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విద్యను అందించే స్థాయికి రావడం గర్వకారణం

- ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ లింబాద్రి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కడుపేదరిక జీవితాన్ని చవిచూసిన కనకయ్య చదువుకోడమే నాడు కష్టంగా ఉన్న పరిస్థితి నుంచి యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా విద్యను అందించే స్థాయికి రావడం గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ లింబాద్రి అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్య రాసిన "నెరిసిన జీవితాలు" పుస్తకాన్ని రచయిత డాక్టర్. వెంకట రెడ్డి ఇంగ్లీష్‌లో ఫేడెడ్ కలర్స్ పుస్తకంగా ప్రచురించారు. ఈ పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రవీంద్ర యాదవ్ చేతులమీదుగా హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మడలి కార్యాలయంలో ఆవిష్కరించారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం సర్వే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలోని పలు కాలనీలో విద్యుత్ అధికారులు శనివారం సర్వే నిర్వహించారు. సర్పంచ్ శక్కారం అశోక్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది కాలనీలో పర్యటిస్తూ నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాలను, శిథిలావస్థకు చేరిన పాత స్తంభాలను గుర్తించారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని సత్యశోధక్, కిడ్స్ పార్క్ పాఠశాలలో మదర్ థెరిసా 113వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ రావుట్ల నరసయ్య, కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం అశోక్ మాట్లాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముప్కాల్ : లయన్స్ క్లబ్ ముప్కాల్ ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజానికి ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. నేటి యువత ఆమె మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకు లింగం, పెండెం జీవన్, సాగర్‌రెడ్డి, ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సెక్రెటరీ కట్ట మహేష్, ట్రెజరర్ జక్కుల రాము, శంకర్ పటేల్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంపైనే దృష్టిపెట్టాలి

నవతెలంగాణ-భీంగల్

విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు వెళ్లాలని ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ అన్నారు. శనివారం మండలంలోని బడా భీంగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు.

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ కాలనీలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలోని సీట్ల భర్తీకై దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 28-08-2023న కళాశాల ఆవరణలో తుది విడత స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.పూర్ణచంద్రరావు తెలిపారు. ఎంపీసీలో ఎస్సీ-5, ఎస్టీ-1, బీసీ-1, ఓసీ-1, మైనారిటీ-1, ఎస్సీ(సీ)-1, బైపీసీలో ఎస్సీ-7, ఎస్టీ-2, మైనారిటీ-1, ఎస్సీ(సీ)1 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. మార్చి 2023లో జరిగిన పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి 2లక్షలలోపు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం సంవత్సరానికి 1,50,000లోపు ఉండాలని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు తేదీ 28-08-2023న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఖాళీల సంఖ్య, రిజర్వేషన్‌ల ప్రాతిపదికన పదవ తరగతిలో సాధించిన జీపీఏ ఆధారంగా అదే రోజు ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలను వెంటనే సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకై ఫోన్ 7995010658 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

తడపాకల్ పాఠశాలలో నో బ్యాగ్ డే

నవతెలంగాణ-ఏర్గట్ల

తెలంగాణ విద్యాశాఖ ప్రతి నెలలో నాలుగో శనివారం పాఠశాలలో చేపట్టిన నో బ్యాగ్ డే సందర్భంగా తడపాకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ముప్కాల్‌లోని పంప్ హౌజ్, కాళేశ్వర ఎత్తిపోతల పథకం, పోచంపాడ్‌లోని శ్రీ రామ్‌సాగర్ ప్రాజెక్ట్, నెహ్రూ పార్క్‌ను సందర్శించారు. అక్కడి విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఆనందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ, నరేందర్, గంగాధర్ నాగప్ప, శంకర్, కృష్ణప్రసాద్, స్వప్న పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని ఆర్డీఓ రాజేంద్ర కుమార్ అన్నారు. దీనిలో భాగంగా నిజామాబాద్ రూరల్ ఎన్నికల అధికారి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్ శనివారం డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లోని నడ్పల్లి ఉర్దూ మీడియం పాఠశాలలోని పోలింగ్ బూత్ 104, 108, 109ను, గౌరరం, దేవి తండాతోపాటు ఇతర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్‌రావు, ఏఈ ఆర్ఓ రాజేందర్, ఆర్ఐ సంతోష్, మోహమ్మద్ వాహిద్, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ధర్మారం బి సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల (ప్రతిభ) పాఠశాల, కళాశాలలో అయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ డిపార్ట్మెంట్‌కు చెందిన సిబ్బంది లిల్లీ పుష్పా, స్టాఫ్ నర్స్ కవిత సందర్శించి ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీపై శనివారం విద్యార్థినులకు అవగాహన కల్పించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ బి.సంగీత తెలిపారు. మరింత సమాచారం కోసం 9652865641, 8333817062, 8333817038 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

ఈవ్ టీజింగ్‌పై అవగాహన

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీం బృందం ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్స్ విగ్నేష్, సుమతి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.చిన్నయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



కంఠేశ్వర్ : ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆశాలు.. మాట్లాడుతున్న నూర్జహాన్

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ : ఆశావర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమయిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మండిపడ్డారు. శనివారం నిజామాబాద్ జిల్లాలో ఎమ్మార్వో కార్యాలయాల వద్ద, ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు పారితోషకాలు 18వేల రూపాయలను పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్‌లు పొందారని, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, అలాగే బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అనేక రకాల జబ్బులను గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని, తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారని తెలిపారు. వీటితోపాటు గర్భిణులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారని వివరించారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ ఆశాలకు వెంటనే ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆశావర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుకన్య, రేణుక, బాలమణి రేవతి, లలిత, కవిత, సుజాత, రాణి, భాగ్య, రేణుక, రాధా, అంబిక తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌టౌన్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

రెంజల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ చాలీచాలని గౌరవేతనంతో ఇబ్బంది పెట్టడం సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జంగం గంగాధర్ స్పష్టం చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలకు అంకితమైన ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల ఫిక్స్‌డ్ వేతనాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల మండల అధ్యక్షురాలు లావణ్య, మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కోటగిరిలో ఆశా కార్యకర్తల ధర్నా ..నిర్బంధించిన పోలీసులు

కోటగిరి : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం కోటగిరి తహసీల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. కోటగిరిలో మైనారిటీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ, శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వస్తున్నారని సీఐటీయూ నాయకులు, ఆశాకార్యకర్తలు అడ్డగిస్తారని అనుమానంతో ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకుడు నన్నేసాబ్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆశా కార్యకర్తలను తహసీల్ ఆవరణలో నిర్బంధించారు. రాష్ట్ర హెూం మంత్రి మెహమూద్ అలీ, శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి వెళ్లిపోయిన తర్వాత వదిలిపెట్టారు. ఆశా కార్యకర్తలు తమ హక్కుల కోసం పోరాడితే అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మండిపడ్డారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో మహమ్మద్ ఖాన్, ఆశా యూనియన్ నాయకులు అనురాధ, సుజాత, రేష్మ, స్వప్న, పంచశీల, కళావతి, జ్యోతి, పుష్ప, లతా, పద్మ, సునీత, గోదావరి, మమత తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : ఆశావర్కర్లు ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తాటి విజయ, కుంట అనిత, అనసూయ, స్వరూప, పంచశీల, అబ్బవ్వ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందుగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు.

బోధన్ టౌన్ : బోధన్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు జే.శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. బంగారు తెలంగాణలో ఆశావర్కర్లు వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని భావించారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించినప్పటికీ కార్మిక వర్గానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సుజాత, విజయ, లావణ్య, జాకీరా, దివ్య, తబిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో కార్పొరేట్ విద్య

- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- హోంమంత్రితో కలిసి మైనార్టీ గురుకుల పాఠశాల ప్రారంభం

నవతెలంగాణ-కోటగిరి

గురుకులంలో ప్రతి విద్యార్థిపై ఏడాదికి ప్రభుత్వం రూ.1.25 లక్షలు ఖర్చు చేస్తుం దని, స్థోమత కలిగిన వారు తమ పిల్లలను కార్పోరేట్ స్కూల్‌లో చదివిస్తారని, పేదింటి పిల్లలకు ఆ స్థాయిలో విద్య అందించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశారని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మైనార్టీ గురుకుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పిల్లలని, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థుల బాధ్యత ప్రభుత్వ బాధ్యత, మనందరి బాధ్యతని, గురుకుల పాఠశాలలలో చదివిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో ప్రతిభను చూపిస్తు న్నారని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ కమిషన్ చైర్మన్ తారీఖ్ అన్సారీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఇంతి యాజ్, ఉర్దూ ఆకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లా ఖాన్, నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ చైర్మన్లు దాదన్నగారి విఠల్ రావు, దఫేదార్ శోభా రాజు, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న హోంమంత్రి, స్పీకర్

హైస్కూల్‌లో గాంధీ సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం శనివారం గాంధీచిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరిమల్ల దేవన్న మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు గాంధీ సినిమాను ప్రదర్శించినట్టు తెలిపారు. గాంధీ సినిమాను విద్యార్థులు ఆసక్తిగా తిలకించాలని వివరించారు. సినిమా చూస్తుండగా విద్యార్థులకు కలిగిన పలు సందేహాలను నివృత్తి చేసినట్లు తెలిపారు. విద్యార్థులను బయట ప్రాంతాలకు తీసుకెళ్లి గాంధీ సినిమా చూపించేందుకు ఇబ్బందులు ఉండడంతో పాఠశాలలోనే టీవీని ఏర్పాటు చేసి సినిమా ప్రదర్శించినట్లు తెలిపారు. పాఠశాలలో గాంధీ సినిమా ప్రదర్శించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ సినిమాను తిలకిస్తున్న విద్యార్థులు

ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ, బీఈడీ, ఎంఈడీ పరీక్షలు శనివారం ప్రశాంతంగా కొనసాగినట్లు తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ తెలిపారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థినులకు రెండవ సంవత్సరం విద్యార్థినులకు స్వాగతం చెపుతూ విద్యార్థినులు డ్యాన్సులు చేస్తూ ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అక్బరిబేగం, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని మెట్టు మర్రి తాండ గ్రామంలో పశు సంవర్ధక శాఖ, ప్రాథమిక పశు వైద్య కేంద్రం సిరికొండ ఆధ్వర్యంలో శనివారం ఆవులకు, గేదెలకు, దూడలకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం మండల పశువైద్య అధికారి బాబూరావు కాందారే మాట్లాడుతూ.. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్ పశుమిత్రలు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన..

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్నగుట్ట, దూపల్లి, బోర్గం గ్రామాలలోని వరి పంటలను వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు కవిత, అజయ్ శనివారం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.

కోటి మొక్కల హరితహారం

నవతెలంగాణ-విలేకరుల బృందం

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు శనివారం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ కోటి మొక్కల హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా మొక్కలను నాటారు. నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బోధన్, భీంగల్ తదితర మండలాల్లో మొక్కలను నాటారు.

వర్ని : మండల కేంద్రంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ నెమని నాగమణి ఆధ్వర్యంలో వేయి హరితహారం మొక్కలు నాటారు. ఉపసర్పంచ్ కంది కృష్ణ, సెక్రటరీ సాయిలు, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సిబ్బంది స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : హరితహారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో సర్పంచులు, అధికారులు మొక్కలను నాటారు.

మెగా ట్రీ పార్క్ మొక్కలు నాటిన అధికారులు

బోధన్‌టౌన్ : పట్టణంలోని శక్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మెగా ట్రీ పార్క్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. 5వేల మొక్కలను నాటి నీటిని పోశారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని కలిగోట్ గ్రామంలో ఎంపీపీ కుంచాల విమల రాజు మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోన్‌గొప్పులలో వెయ్యి మొక్కలు నాటిన అధికారులు..

భీంగల్ : స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో బాగంగా మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఏపిఓ నర్సయ్య, సర్పంచ్ రాగి అనసూయ, ఎంపీటీసీ ప్రమీలా వెయ్యి మొక్కలను నాటారు. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న ఐకెపి సిసి పురస్తు నరేష్‌ను సన్మానించారు.

డిచ్‌పల్లి : హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకుంటూ భావితరాలకు స్ఫూర్తినిద్దామని ఎంపీపీ భదవత్ రమేష్ నాయక్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ గోపి బాబు, రాములు నాయక్, ఎంపిటిసి చింతల దాస్, ఉప సర్పంచ్ వెంకనోల్ల రమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా డిచ్‌పల్లి మండల కేంద్రంలోని నడ్పల్లి, రాంపూర్.డి, ఇందల్‌వాయి మండలంలోని చంద్రయాన్‌పల్లి, తిర్మన్‌పల్లి గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.



ఆర్మూర్ : మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే



బోధన్ : సాలూరాలో..



డిచ్‌పల్లిలో..

ముప్కాల్ పంప్ హౌస్ వద్ద 'మాస్ ప్లాంటేషన్'

ముప్కాల్ : ముప్కాల్ రివర్స్ పంపింగ్ పంప్ హౌస్ వద్ద 'మాస్ ప్లాంటేషన్' అనగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు మండల, గ్రామ స్థాయి అధికారులు సైతం పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి దామోదర్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొక్కలను నాటినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ, జడ్పీటీసీ బద్దం నర్సావ్వ, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పద్మ, కోఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, ఉప సర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ, ఎంపీడీవో దామోదర్, ఎంపీవో భరత్ చంద్ర, సెక్రటరీ విజయ్ కుమార్, మండల, గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీపీ రజిని కిషోర్ వేయి మొక్కలను శనివారం నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా హరితహారంలో భాగంగా ప్రతి ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగానే వెయ్యి మొక్కలను నాటుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఫిక్, ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, ఈసీ శరత్చంద్ర, గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు, పాలకవర్గ సభ్యులు రంజిత్, గంగారెడ్డి, లక్ష్మణ్, వన సేవకులు, పాఠశాల సిబ్బంది సుజాత, స్వప్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలోని కళ్యాపూర్‌లో సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కాశం సాయిలు, పాలకవర్గ సభ్యులు, తాడిబిలోలి గ్రామంలో సర్పంచ్ వెలుమల సునీత నరసయ్య పాలకవర్గ సభ్యులు, రైతు బంధు జిల్లా నాయకులు ఎండి మౌలానా, బాగేపల్లి గ్రామంలో సర్పంచ్ పాముల సాయిలు, పాలకవర్గ సభ్యులు, దూపల్లి గ్రామంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, బోర్గం సర్పంచ్ పార్ధవాని, ఉప సర్పంచ్ ఫిరోజ్దీన్, పాలకవర్గ సభ్యులు, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.



నిజామాబాద్ రూరల్ : గుండారంలో..

ఏర్గట్ల : 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గౌడ సంఘం భూమిలో ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ కూలీలు 1000 మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధు సూధన్, ఎంపీడీఓ రాజేశం, ఎంపిఓ శివ చరణ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం కమిటీ ఎన్నిక


ఎన్నికైన కమిటీకి నియామకపత్రం అందజేత

నవతెలంగాణ-గాంధారి

రవీంద్ర భారతి ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గాంధారి మండలంలోని గుజ్జుల్ తండాకు చెందిన ప్రేమ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్, పరశురాం, దేవి సింగ్, సర్దార్, సంజు ,ఇందల్, రాథోడ్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం దావల్ మల్కపల్లి గ్రామానికి చెందిన పిట్ల సంగవ్వ ఉంటున్న ఇల్లు శుక్రవారం రాత్రి 10:30 గంటలకు ప్రమాద వశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అయింది. ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం బాధితుల ఇంటికి వెళ్ళి పరామర్శించి, దగ్ధం అయిన ఇంటిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందవలసిన తక్షణ సహాయం కోసం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు పెంచుదాం


పెద్దకొడప్‌గల్‌లో మొక్కలు నాటుతున్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

- వజ్రోత్సవ వేడుకలు ముగింపులో భాగంగా కోటి వృక్షార్చన
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పచ్చదనం పెంచే అతిపెద్ద ప్రయత్నమని వెల్లడి

నవతెలంగాణ-విలేకరులబృందం

'భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉంటేనే వాతావరణ సమతుల్యం సాధ్యమవుతుంది. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులు తరిగిపోతున్నాయి. దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి వర్షపాతం తగ్గుతున్నది. వాతవారణ సమతుల్యం దెబ్బతింటున్నది. మానవ జీవితమే అల్లకల్లోలం అవుతున్నది. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు ప్రారంభించింది. భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టుంది. స్వాంతంత్ర ఉద్యమస్ఫూర్తితో మొక్కలు నాటి సంరక్షించాలని పలువురు ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపులో భాగంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు కోటి వృక్షార్థనలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు శనివారం మొక్కలు నాటారు. నాటి మొక్కలు సంరక్షించాలని పిలుపునిచ్చారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో శనివారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సమృద్ధిగా వానలు కురిసేందుకు, అడవులను రక్షించి, చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడటమే లక్ష్యంగా.. "వానలు వాపస్ రావాలె" అనే నినాదంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో చెట్ల పెంపకాన్ని తప్పని సరి చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిందని, కొత్తగా రూపొందించిన పంచాయతీ రాజ్ చట్టంలో ఇందుకు సంబంధించిన నిబంధనలు రూపొందించినట్టు తెలిపారు. ప్రతీ గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి, మొక్కలు నాటాలని, వాటిని రక్షించాలని, గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత పెంచాలని, ఇది గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి బాధ్యత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సూర్యకాంత్ సొసైటీ, చైర్మన్ హనుమంత్ రెడ్డి, అటవీ శాఖ అధికారి సంజయ్ గౌడ్, సంతోష, జడ్పీ సీఈవో సాయా గౌడ్, కో ఆప్షన్ నెంబర్ జాఫర్,ఉప సర్పంచ్ విట్టల్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప రమేష్, హనుమంత రెడ్డి, ప్రేమ్ సింగ్, మమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, గ్రామపంచాయతీ సిబ్బంది తానాజీ, తదితరులు పాల్గొన్నారు.


రామారెడ్డిలో ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న ఆర్డీవో..


సదాశివనగర్ భంపల్లిలో..

మొక్కలు నాటి సంరక్షిద్దాం

మద్నూర్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యా వరణాన్ని కాపాడు దామని మద్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ ప్రజలను కోరారు. హరిత హారం పథకంలో భాగంగా శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో చైర్మన్ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ కమిటీ అధికారులు సిబ్బంది కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం పథకాన్ని ప్రారంభించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారని, రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హరితహారం దేశానికే ఆదర్శం

ఎల్లారెడ్డి : తెలంగాణకు హరిత హారంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక రోజు - ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం" సందర్భంగా ఎల్లారెడ్డి శాసన సభ్యులు జాజాల సురేందర్ ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామ పంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మను చౌదరి, ఎఫ్.డి. ఓ జోషి గోపాల్, మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ మాధవి బాల్ రాజ్ గౌడ్, జడ్పీటీసీ ఉషాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ అండ్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, పార్టీ అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, ఎంపీటీసీ సంతోష్ కుమార్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి నట్టు మండల అభివృద్ధి అధికారి బాలకిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామం పచ్చని చెట్లతో సుందరంగా సస్యశ్యామలంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,లక్ష్మి ఉప సర్పంచ్, అటవీ శాఖ అధికారులు సెక్రెటరీ మొక్కలు నాటారు.

పిట్లం : మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఉప సర్పంచ్‌ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని కోమటి చెరువు తండా గ్రామపంచాయతీ పరిధిలోని స్మశాన వాటికలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్త కోటి వృక్షార్ధన లో భాగంగా మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవు రావు సెక్రటరీ శ్రీనివాస్ , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

హరితహారానికి తోడ్పాటునందించాలి

హరితహారానికి తోడ్పాటు అందించాలని జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారము మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలోని గద్దే గుండు తాండ సమీపంలోని సబ్ స్టేషన్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ శ్రీనివాస్ రెడ్డి , ఉప సర్పంచ్ ఇబ్రహీం , ఏ పీ ఓ శివ , టి ఏ సతీష్ , వార్డు మెంబర్ గాండ్ల సత్యం , మాజీ వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ , అంబయ్య , ఫీల్డ్ అప్రోజ్ అసిస్టెంట్ , కూలీలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆర్డీవో

రామారెడ్డి : హరితహార లో భాగంగా అటవీ అధికారులు శనివారం అన్నారం గ్రామ పరిధిలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హరితహారం ఒక బృహత్తర కార్యక్రమమని, మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూడెల్లి అమృత బాలరాజు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ పవన్, సొసైటీ డైరెక్టర్ స్వామి గౌడ్, మాచారెడ్డి ఎంపీడీవో బాలకృష్ణ, పంచాయతీ సెక్రటరీ సాగర్ గౌడ్, బీట్ ఆఫీసర్ గోపాల్, చెన్న తిరుపతి, నాయకులు కే రాజయ్య, నరేందర్ రెడ్డి, రజనీకాంత్, ఐ కె పి సిబ్బంది భూమా గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ రాధా బలరాం జడ్పీటీసీ సభ్యుడు శంకర్ నాయక్‌లతో కలిసి గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ మొక్కలు నాటారు.

జుక్కల్ : మండలంలోని పలు జీపిలలో వజ్రోత్సోవ సంబురాలను బస్వాపూర్, దోస్పల్లి గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించినట్టు జేపీఎస్‌లు గంగాధర్, జాదవ్ మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడివో నరేష్, ఈజీఎస్ ఇంచార్జీ ఏపీవో స్వామీదాస్, సర్పంచులు, ఉప సర్పంచులు, జేపీఎస్ లు గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు దోస్పల్లి జీపీసిబ్బంది లక్ష్మన్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చివరి రోజు ప్రతి గ్రామంలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమంలో సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున అంబరీశ్వర ఆలయ గుట్టపై మొక్కలు శనివారం నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంబు లలిత, , స్థానిక సింగిల్ విండో చైర్మన్ టి గంగాధర్, గ్రామ ఉప సర్పంచ్ పసుల సాయిలు, మొగ్గం రాజేందర్, ఆలయ కమిటీ చైర్మన్ సంగం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మద్నూర్ గ్రామ సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ సంగీత కుశాల్, ఎంపీ ఓ వెంకట నరసయ్య, ఏపీవో పద్మ, ఫారెస్ట్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఐకెపి కార్యాలయ అధికారులు సిబ్బంది హరితర పథకంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు.

రాష్ట్రంలో ఒకేరోజు కోటి వృక్షార్చన

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్(బాన్సువాడ)

ప్రకృతి దేవుడు మనకు అందించిన గొప్ప వరం.. సహజవనరులే మన సంపద అని రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొక్కలను రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ 'ప్రకృతి.. దేవుడు మనకు అందించిన గొప్పవరం. సహజవనరులే మన సంపద. మొక్కలు పెంచి కాలుష్యాన్ని నియంత్రిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ.. పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుకోవాలి. భావితరాలకు పచ్చని భూమిని పదిలంగా అందించాలన్నారు.


విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న స్పీకర్

తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 2016లో తెలంగాణ కు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. 230 కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం అయితే దానిని అధిగమించి ఇప్పటి వరకు 270 కోట్ల మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఆర్డీఓ భుజంగరావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్రె నర్సింహులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, కళాశాల విద్యార్థులు హాజరయ్యారు.

సీఎం కేసిఆర్ ప్రకృతి ప్రేమికుడు

- పచ్చదనం పెంపులో తెలంగాణ నెంబర్ వన్
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-వేల్పూర్

స్వతంత్ర భారత వజ్రోత్సవాలు ముగింపు వేడుకల్లో భాగంగా నేడు చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని పురస్కరించుకుని బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో వేముల సురేందర్ రెడ్డి రైతు వేదిక వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ...కేసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం, గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. పచ్చదనం పెంపులో నేడు తెలంగాణ నెంబర్ వన్ అయ్యింది అన్నారు. సమాజ హితం కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం హరితహారమని ఓట్ల కోసమో,సీట్ల కోసమో కానేకాదని మంత్రి స్పష్టం చేశారు.


మొక్కలు నాటుతున్న మంత్రి వేముల

వికలాంగులకు మరింత ఆసరా

నవతెలంగాణ-నసురుల్లాబాద్ (బీర్కూర్)


రాష్ట్ర ప్రభుత్వం.. దివ్యాంగులకు ఆసరా పింఛన్ పెంచి ఆదుకుంటోందని మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్, ఎంపీపీ రఘు తెలిపారు. శనివారం బీర్కూర్ మండలం కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో దివ్యాంగులకు ఆసరా పింఛన్ల పెంపు పత్రాలు అందజేశారు. అలాగే షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మార్చి జెడ్పిటిసి ద్రోనవల్లి సతీష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మానవీయ దృక్పథంతో దివ్యాంగులకు పింఛన్‌ను రూ.3016 నుంచి రూ.4016కు పెంచి ఆదుకుంటున్నారని తెలిపారు. 2014కు ముందు రూ.500 పింఛన్ మాత్రమే అందేదని. తొమ్మిదేండ్లలో ఎనిమిదింతలు పెరిగిందని గుర్తు చేశారు. వికలాంగులకు ప్రభుత్వం ఇటీవల 3,016 రూపాయల నుండి 4,016 రూపాయలు పింఛన్ పెంచిన ఉత్తర్వులను వ్యక్తిగతంగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జనార్ధన్ ,ఎంపీడీఓ బానుప్రకాష్ వైస్ ఎంపీపీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల కార్యదర్శులు లబ్దిదారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పలువురు

డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని వజ్రఖండి జీపీలో పలు కాలనీలలో జీపీ నిధులతో మురికి కాలవల నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ సంజీవ్ పాటీల్ ప్రారంబించారని ఉపసర్పంచ్ బాలమణి తెలిపారు. హనుమాన్ మందిరం నుండి మూల మలుపు వరకు 510 మీటర్ల నిర్మాణం చేపడుతున్నామని, ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన సందర్భంగా జీపీలకు కేటాయించిన పది లక్షల రూపాయలతో పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, జీపీ పాలకవర్గం, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.


డ్రయినేజీ పనుల ప్రారంభిస్తున్న సర్పంచ్

డబుల్ బెడ్ రూమ్ కోసం వినతి పత్రం

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లోని యాచారం గ్రామంలో డబుల్ బెడ్ రూం కోసం సదాశివనగర్ తహసీల్దార్ హిమబిందుకు యాచారం సర్పంచ్ భర్త రమేష్ వినతి పత్రం అందించారు. గ్రామాల్లో తీర్మానం చేసిన కాపిని ఆయన అందించారు.

ఇంకెంత కాలం వెట్టిచాకిరీ..?

- కరోనా వారియర్స్‌కు ఇచ్చే గౌరవం ఇదేనా
- ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్

కరోనా వారియర్స్ కి ఇచ్చే గౌరవం ఇదేనా శాశ్వత స్వభావం కలిగిన పనిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా ఇంకెంతకాలం పనిచేయిస్తారని అని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. రెండో ఏఎన్ఎంలు సమ్మెలో భాగంగా శనివారం ధర్నా చౌక్ వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. 'వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ని కలవడానికి వెళ్ళినప్పుడు కార్మిక సంఘాల నాయకుల పైన ఏఎన్ఎం ల పట్ల చులకనగా మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్మికుల పట్ల ఉద్యోగుల పట్ల మాట్లాడే తీరును మార్చుకోవాలని అన్నారు. కార్మికుల ఉద్యోగుల సమస్యల పైన అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తున్న కనీసం నాయ కులకు ఇచ్చే గౌరవం ఇదేనా మీ తీరు అని ప్రశ్నిం చారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడడంలో తెగించి పని చేసిన కరోనా వారియర్స్ కి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా ? శాశ్వత స్వభావం కలిగిన పనిలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా ఇంకెంత కాలం పని చేయిస్తారు రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల అందరినీ రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ పోస్టు భర్తీ చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రెగ్యులర్ అయ్యే వరకు సమ్మె పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు పుష్ప , గంగా జమున కవిత స్వర్ణ దన సరోజ , అనిత , విట్టా బాయ్ తదితరుల్ను పాల్గొన్నారు.


ధర్నాచౌక్‌లో బతుకమ్మ ఆడుతూ రెండో ఏఎన్ఎంల నిరసన

సంతానం కలగడంలేదని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జుక్కల్

సంతానం కలగడం లేదని మనోవేదనతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మహమ్మదాబాద్‌లో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ సత్యనారాయణ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సిర్గపూరే బాల్ రాజ్ (36) మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన సిర్గపూరే హన్మవ్వ ను హైదరాబాద్‌లో ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. కొన్నేండ్లుగా పిల్లలు కలగడం లేదని గ్రామానికి వచ్చేసి ఇక్కడే స్థిర పడ్డారు. రాత్రి భోజనం చేసిన తరువాత భార్య వేరే గదిలో నిద్రిస్తున్న క్రమంలో ఇంట్లో ఐరన్ రాడ్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బార్య హన్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

బైక్ ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బైకు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని అర్గుల్ శివరులో శనివారం చోటుచేసుకుంది. అర్గుల్ గ్రామ శివారులోని జాతీయ రహదారి 44 రోడ్డుపై, శ్రీదేవి కోల్డ్ స్టోరేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్గుల్ గ్రామానికి చెందిన అల్లూరి రాజన్న అను వ్యక్తికి బైక్ ఢీకొనగా తలకు బలమైన గాయం అయింది. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

బోగస్ ఓట్లను అరికట్టాలని ఆర్డీవోకు ఫిర్యాదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజక వర్గంలో రెంజల్, నీల, బోధన్ ప్రాంతాలలో మహారాష్ట్ర నుంచి వచ్చిన వారిని మీ సేవ నిర్వాహకులు బోగస్ ఓటర్లుగా నమోదు చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగా శంకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఎన్నికలలో నిష్పక్షపాతంగా పోటీ చేయవలసి ఉన్న అలా కాకుండా మహారాష్ట్ర వారిని తెలంగాణ ఓటర్లుగా నమోదు చేస్తున్నట్టు తెలిసిందన్నారు. దాంతో తెలంగాణ ప్రజలకు అందవలసిన సంక్షేమ ఫలాలు అనర్హులకు దక్కే అవకాశం ఉందని, కావున బోగస్ ఓటర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మీరు దేనికి ఓటు వేసిన బిజెపికి పడుతుందని అనడం ఈ కుట్రలకు నిదర్శనం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాషా మోహినిద్దీన్, గౌసోద్దిన్, రవీందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వీరభద్రరావు, దీన్ దయాల్, ప్రసాద్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నవతెలంగాణ-మాచారెడ్డి

మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో మాచారెడ్డి మండలానికి చెందిన మర్రి తాండ బంజేపల్లి సోమర్ పేట గ్రామాల నుండి బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నౌసిలాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ నజం నాయక్, శంకర్ నాయక్, రాకేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

బాధితులకు సరుకులు పంపిణీ


నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలని జల్లిపల్లిలో గ్రామానికి చెందిన చిలుక బ్యాటయ్య ఇల్లు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదవశాత్తు శుక్రవారం ఉదయం కాలిపోయింది బాధితులకు గ్రామ సర్పంచ్ కల్లూ రవీందర్, ఎంపీటీసీ గన్నూ నాయక్ చేతుల మీదుగా శనివారం వంట సామాగ్రి బిత్తిరిసర సరుకులు బియ్యం పంపించేశారు. కార్యక్రమంలో సర్పంచి రవి ఎంపిటిసి గన్ను నాయక్ సిద్ధిరాములు అంజయ్య నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్లో నోబ్యాగ్స్ డే

నవతెలంగాణ-వేల్పూర్

కృష్ణవేణి హైస్కూల్లో నోబ్యాగ్స్ డే సందర్భంగా ఇస్రో ప్రయోగించిన టువంటి చంద్రాయన్-3 ప్రయోగం విజయోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు చంద్రాయన్ -3 జాతీయ ప్రాముఖ్యత గురించి వ్యాసరచ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలలో విద్యార్థులు సుమిత్, వనాలిక, హర్షిత , సహస్ర మరియు రోహన్ గౌడ్ ఏడవ తరగతి అలాగే రోహిత ఎనిమిదవ తరగతి ప్రతిభ చాటి బహుమతులను గెలుపొందారు. అనంతరం రాఖీ తయారు చేసే విధానం కూడా విద్యార్థులకు వివరించినట్టు ఉపాధ్యాయులు తెలిపారు. చూపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



బెల్లాల్‌లో హైమాస్ లైట్ల ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ-బోధన్

మండలంలోని బెల్లాల్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలో హైమాస్ లైట్లు ఏర్పాటుకు శనివారం డిసిసిబి డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పీటిసి నిధుల నుంచి మంజూరైన నిధులతో హైమాస్ లైట్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగా బెల్లాల్ గ్రామంలో హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. అనంతరం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ సర్పంచ్ రామావత్ రాజు, ఎంపీడీవో తోట పర్చన్న, ఎంపిఓ మధుకర్, ఇన్చార్జి ఏపిఓ అల్తాఫ్, ఉప సర్పంచ్ శివంగల రాజు, గ్రామ సెక్రటరీ సురేష్ గౌడ్, గ్రామ పెద్దలు బుర్రి లక్ష్మణ్, టిఏ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజా గౌడ్, వార్డ్ మెంబర్ లక్ష్మి, గ్రామ పెద్దలు శ్రీనివాస్, లక్ష్మణ్, నీలకంఠం గౌడ్, సంజీవ్, శివరాం, వెంకటి, రాజేందర్, రాము, చందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ - బోధన్

మండలంలోని కల్దుర్కి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం సొసైటీ ఫర్ ఆల్ ఇన్ నీడ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నానా పటేల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ముత్తిరెడ్డి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నారని అన్నారు. శనివారం 180 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసినందుకు ఆయనకు ఉపాధ్యాయులు, సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్టియు డివిజన్ ఇంచార్జ్ శంకర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగయ్య, గ్రామ సెక్రెటరీ సునీత, ఎస్ఎంసి చైర్మన్ మరయ్య, శంకర్‌గౌడ్, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆరుగురు లబ్దిదారులకు ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కమ్మర్‌పల్లి, నర్సాపూర్ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్దిదారులకు ప్రభుత్వ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మందులు చేసిన ఆర్థిక సాయం చెక్కులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లి లో సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడుచింత గణేష్, మండల్ కోఆప్షన్ సభ్యుడు అజ్మతు హుస్సేన్, ఉపసర్పంచ్ పాలకు చిన్న గంగారం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నర్సాపూర్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు బుస్సాపురం జీవన్, సర్పంచ్ పెండ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ బుసాపురం నవీన్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పడకల్లో 12 యూనిట్ల గొర్ల పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


గొర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని పడకల్ గ్రామంలో 12 యూనిట్ల గొర్ల పంపిణీ చేసినట్టు మండల పశువైద్యాధికారి శిరీష శనివారం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గొర్ల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సిన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చందా మియాబాగ్ తండాలో పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సిన్ వేసినట్టు మండల పశువైద్యాధికారి శిరీష శనివారం తెలిపారు. చిన్న పశువులకు నటల నివారణ మందు వేశామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాణి విద్యానికేతన్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాణి విద్యానికేతన్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ సంఘ నేతలు శనివారం ఎంఈఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీజీవిపి బోధన్ డివిజన్ అధ్యక్షులు నాగేష్ మాట్లాడుతూ.. పట్టణంలోని శక్కర్‌నగర్‌లోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకుండా కనీసం సరైన తరగతి గదులు లేవని వెంటనే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సోయా పంటకు కాండం తొలిచే పురుగు

నవతెలంగాణ-రెంజల్

బోర్గం గ్రామంలోని సోయా పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్టు వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్‌లను పటిష్టం చేయాలి

నవతెలంగాణ-మాక్లూర్

గ్రామీణ స్థాయిలో బూత్‌లను పటిష్టం చేయాలని మహారాష్ట్ర వాణి నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి బాబురావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హల్‌లో భారతీయ జనతా పార్టీ మండల కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమన్ని నిర్వహించారు.

ఆరోగ్య శ్రీపై అవగాహన

నవతెలంగాణ-బోధన్‌టౌన్

ఆరోగ్య శ్రీ సీఈవో విశాలాక్షి ఆదేశాల మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకులంలో ఆరోగ్య శ్రీపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సిబ్బంది ఎర్రోళ్ల సురేష్, గుగ్గొలోత్ శ్రీనివాస్, ఇంఛార్జి ప్రిన్సిపాల్ రమాదేవి, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దోమల నివారణ చర్యలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కమ్మర్‌పల్లి, హాసకొత్తూర్ గ్రామాల్లో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. హసకొత్తూర్, కమ్మర్‌పల్లిలో దోమల నివారణ కోసం వాడవాడల్లో మురికి కాలువల వెంట దోమల మందుతో పాటు, కాళీ ప్రదేశాల్లో, జాతీయ రహదారి వెంట పిచ్చి మొక్కలను నివారించేందుకు గడ్డి మందు పిచికారీ చేశారు. కార్యక్రమంలో హాసకొత్తూర్‌లో ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆస్పత్రి సిబ్బందికి చీరలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలో కంటి ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది, అభయ ఆస్పత్రి సిబ్బందికి శనివారం మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో శనివారం చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నవిత, ట్రెజరర్ సూరాబత్తుని ఆంథోనీమేరీ, డిస్ట్రిక్ట్ సెక్రటరీ సూరాబత్తుని శ్రీనివాసరావు, సుబ్బారావు, చెన్నారెడ్డి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-ఆర్మూర్

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని సాంఘిక సంక్షేమ ఉపాధ్యాయులు కె.సి.ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని పాంగ్రా, ముబారక్‌నగర్‌లో ఓటర్లను నమోదు కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మార్వో అనురోద్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు.

ప్రతి కార్మికుడికి 26వేల రూపాయలు ఇవ్వాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం ప్రకారం 26వేల రూపాయలు ప్రతి కార్మికుడికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో గ్రామసభలు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని కొత్తపల్లి, నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచుల సమక్షంలో గ్రామసభలు కొనసాగాయి. గ్రామస్తులకు జమ, ఖర్చులను చదివి వినిపించారు. ఆదివారం ముప్కాల్, నల్లూరు, వేంపల్లి గ్రామాలలో గ్రామసభలు జరపాలని ఎంపీడీవో ఈ సందర్భంగా సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై

సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు నిరసనలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు ఉంటాయని, కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యవసర సరుకులు, ధరలు, నిరుద్యోగం, ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్యలపై సెప్టెంబర్ 1 నుండి 7వ తేదీ వరకు గ్రామ వార్డు స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిరసన కార్యక్రమాలకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు జయప్రదం చేయాలని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరగటంతో పేద మధ్యతరగతి ప్రజానీకం వాటిని కొనుగోలు చేయలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం వాటిని అదుపు చేయటానికి చర్యలు చేపట్టడం లేదని ఒక నెలలోనే కూరగాయల ధరలు 37శాతం పెరిగాయని మిగతా నిత్యవసర సరుకుల ధరలు 50 నుంచి 200 శాతం పెరిగాయని అదే విధంగా వంట గ్యాస్ ధర 1200 రూపాయలకు పెరిగిందని వీటికి తోడు నిరుద్యోగం పెరిగి పేదరికం తాండవిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి లక్షలాదిమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక ఇబ్బందులు పడుతున్నారని ఇండ్ల నిర్మాణానికి ఇప్పుడు మూడు లక్షలు ఇస్తామని ప్రకటించటం మూలంగా అవి ఏమాత్రం సరిపోవని దాన్ని ఆరు లక్షల పెంచాలని స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు సెప్టెంబర్ 1 నుండి 7వ తేదీ వరకు దశల వారి ఆందోళనలకు జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, మల్యాల గోవర్ధన్, నాయకులు కటారి రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేష్‌బాబు

డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్

నవతెలంగాణ-ఎడపల్లి

జిల్లా వ్యాప్తంగా 65 డెంగీ కేసులను గుర్తించినట్లు జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్ తెలిపారు. ఈ డెంగ్యూ వ్యాధి జిల్లాలో నమోదైన కేసులు కాదని, హైదరాబాద్ ప్రాంతంలో నివాసం ఉండే వారికి డెంగ్యూ వ్యాధి లక్షణాలతో బాధపడుతూ వారు తమ సొంత స్థలాలకు వచ్చి ఇక్కడ చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ పట్టణంలో డెంగ్యూ వ్యాధి ఎక్కువగా ఉందని జిల్లాలో డెంగ్యూ వ్యాధి కేసులు స్థానికులలో లేవని ఆయన పేర్కొన్నారు. గతరెండు రోజుల క్రితం ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సంపత్ కుమార్ గౌడ్ అనే యువకుడు డెంగ్యూ వ్యాధితో మృతి చెందగా ఈ విషయం తెలుసుకొన్న ఆయన ఎడపల్లి మండల కేంద్రాన్ని సందర్శించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి సంపత్ కుమార్ గౌడ్ నివాస ప్రాంతం కాలనీలో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని మురికి కాలువల ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలకు డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించామన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించామన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులకు అనువైన సమయమని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. డెంగీ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినీత్‌రెడ్డి, కంటి వైద్య నిపుణులు రాజ్‌కుమార్, హెచ్‌ఈఓ రాములు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


మండల కేంద్రాన్ని సందర్శిస్తున్న రాథోడ్

ఇన్‌పుట్ డీలర్స్ సర్టిఫికెట్ అందుకున్న చేపూరి శ్రీధర్



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆదిత్య సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమాని, పేస్టిసైడ్స్, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చేపూరి శ్రీధర్ ఇన్ పుట్ డీలర్స్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ హైదరాబాద్ కార్యాలయం నుండి సర్టిఫికేట్ అందుకున్నట్టు తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో భాగంగా మూడవసారి బీఆర్ఎస్ పార్టీ టికెట్‌ను ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌కు కేటాయించినందుకు కృతజ్ఞతగా శనివారం ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. మూడోసారి ఎమ్మెల్యే టికెట్‌ను తనకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఓటర్ నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలో ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం బీఎల్‌వోలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.


నేడు గన్యా తండాలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని గన్య తండా గ్రామపంచాయతీలో ఆదివారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నూర్సింగ్ తెలిపారు.

ఐఈహెచ్‌ఏఎఫ్‌డబ్ల్యూ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ మధు శేఖర్‌ని ఆర్మూర్ పట్టణంలోని ఎంజె హాస్పిటల్‌లో ఘనంగా సన్మానించారు.

ఆరోగ్యశ్రీపై గురుకుల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం నిరుపేదల కోసం కార్పొరేట్, ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించడానికి అమలు చేస్తున్న ఆయూష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీపై ఆరోగ్యశ్రీ సీఈఓ విశాలాక్షి ఆదేశాల మేరకు బోధన్ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆరోగ్య శ్రీ సిబ్బంది శనివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలను ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ పథకాలను విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి రూ.5లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చున్నారు. ప్రధానంగా ఆరోగ్య శ్రీ పథకంలో 1,657 రకాల జబ్బులకు 5లక్షల వరకు ఉచిత వైద్యసేవలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సిబ్బంది ఎర్రోళ్ల సురేష్, గుగ్గొలోత్ శ్రీనివాస్, ఇంఛార్జి ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు

నవతెలంగాణ-ముప్కాల్



మండలంలోని రెంజర్ల గ్రామంలో శనివారం ఉదయం ముప్కాల్ జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి దంపతులు ఎంపీపీ సామ పద్మ-వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆకుల రాజేశ్వర్‌తో కలిసి రైతుబజారు (సంత) వద్ద నూతన బోరువెల్ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జడ్పీటీసీ నిధులతో పనులు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని స్థానిక మసీదులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో ఒక లక్ష రూపాయల నిధుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, నేడు ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతో పాటు, రాజకీయాలకు అతీతంగా పనులు చేపడుతున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి ప్రశాంత్‌రెడ్డిని మరొకసారి భారీ మెజార్టీ గెలుపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, వైస్ ఎంపీపీ ఆకుల రాజన్న, ఎంపీఓ భరత్ చంద్ర, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోని ఓడ్డెర కాలనీలో మాజీ ఎంపీపీ యాదగిరి, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బున్నే రవి ఆధ్వర్యంలో 70 మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి టిపిసిసి కార్యదర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ కాటేపల్లి నగేష్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఫ్రీజర్ అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల



తన తండ్రి అబ్బున్నోళ్ళ(గుల్లే) రాజన్న స్మారకార్థం అతని కుమారుడు జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మృతదేహం ఉంచే ఫ్రీజర్‌ను స్వంత నిధులతో కొనుగోలు చేసి గ్రామ కమిటీకి అందజేశారు. ఎంపీపీ ఉపేంధర్‌రెడ్డి, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, ఎంపీటీసీ జక్కని మధుసూధన్, గ్రామకమిటీ అధ్యక్షుడు ముస్కు రవి పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంపిటీవ్ ఎగ్జామ్స్ సెల్ డైరెక్టర్‌గా రమణాచారికి నియామక ఉత్తర్వులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఏఎస్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి కాంపిటీవ్ ఎగ్జామ్స్ సెల్ డైరెక్టర్‌గా డాక్టర్ ఎం.అరుణ కె.వి.రమణాచారికి నియామక ఉత్తర్వులను శనివారం అందజేశారు.

డాక్టర్ మధుశేఖర్‌కు అభినందన

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ మధుశేఖర్‌ను శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ముప్కాల్ ఎంపీపీ భర్త బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ మధుశేఖర్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట వెంపల్లి సొసైటీ డైరెక్టర్ కొమ్ముల మోహన్‌రెడ్డి, మధుసూధన్, చింతకింది గణేష్ తదితరులున్నారు.

పలు సంఘం భవనాలకు ప్రొసిడింగ్స్ అందజేత

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండలోని పలు కుల సంఘాల భవన నిర్మాణం ప్రొసిడింగ్ కాపీలు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం వేల్పూర్ క్యాంపు కార్యాలయం వద్ద అందజేశారు.

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత టీం సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో శనివారం మహిళలు ఆర్థిక అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్, మహిళల హక్కులు అధికారాల గురించి వివరిస్తూ మహిళా సాధికారత కోసం ఎలా పాటుపడాలో వివరించారు. మహిళలు బాలికలపై హింస వాటి పరిష్కార మార్గాల గురించి, బేటి బచావో బేటి, పడావో స్కీమ్, సుకన్య సమృద్ధి యోజన, చైల్డ్ మ్యారేజ్, లింగ వివక్షత, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు వినియోగం టోల్ ఫ్రీ నెంబర్స్ 181 ఉమెన్ హెల్ప్ లైన్ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ 100 పోలీస్ నంబర్ గురించి వివరించారు. ఫైనాన్షియల్ లిటరసి పి.పుష్ప, జెండర్ స్పెషలిస్టు డి.కవిత, అంగన్వాడీ టీచర్, కళాశాల ప్రిన్సిపల్, కళాశాల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజ్ఞ ఐఐటీ పాఠశాలలో విజయోత్సవ సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రజ్ఞ ఐఐటీ పాఠశాలలో చంద్రయాన్ 3 విజయవంతంగా చంద్రుడు మీద దక్షిణ భాగంలో అడుగుపెట్టిన సందర్భంగా భారతదేశ పటం ఆకారంలో విద్యార్థులు ఏర్పడి విజయోత్సవ సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రోమా వంశీ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ప్రపంచం భారతదేశం వైపు చూసేలా శాస్త్రవేత్తలు పనిచేయాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్కొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ/బాల్కొండ

మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శనివారం బాల్కొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థిని విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి లా అండ్ ఆర్డర్ గురించి వివరాలను పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్ వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తాయో పోలీస్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సీఐ, ఎస్సై కార్యాలయాలతో పాటు రెండు జైలు గదులను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఏఎస్సైలు శంకర్, రాజేశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ రాజలింగం, జయంత్‌రావు, కానిస్టేబుల్ లు నరేష్, సతీష్, కల్పన, రోహిణి, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కార్తన్, పాఠశాల డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండూరు, సిరికొండ గ్రామాలలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పాల్గొన్నారు.

సీసీ, డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా పేపర్ మిల్లు గ్రామంలో శనివారం జెడ్పీటిసి మేక విజయ సంతోష్, సర్పంచ్ అలియా పార్క్ పటేల్‌లు సీసీ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మేక విజయ సంతోష్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో సీసీ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, బీజేపీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, ఫారుక్, ముజ్జు, నవీన్, రమేష్, కొమ్ము శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD

ABR No. 157 of 2023

Between:
M/s.Mahija Chit Fund (Indur) Pvt. Ltd., Nizamabad represented by its Foreman Mr.B.Komaraiah ...Disputant

And

K.Dhariya and others ...Opponents

Opp.2 Banoth Lachiram S/o.Kotya,aged about 51 years, Occ: Service, School Asst,Govt High School-Khaleelwadi, Nizamabad.Cell:9492474572.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 06.09.2023 at 11.00 A.M. You are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/Arbitrator, Nizamabad on the said date failure of which the dispute will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-

Deputy Registrar of Chits/Arbitrator, Kavitha Complex, Nizamabad.